

# వర్షం కురిసిన రాత్రి

శ్రీకంఠమూర్తి

"సుశీ! పదకొండు కావొస్తోంది ఇహ పడుకో! రేపు చదువుకుందువుగాని."

మాధవరావు మాటల్లో వినుగుదల తొంగి చూసింది. భర్త—మాటలు వినిపించినా, సమాధానం చెప్పదల్చుకోలేదు సుశీల. పుస్తకం చేత బట్టుకుని చదువుకుంటున్నట్టు నటిస్తున్న ఆమె చూపులు పుస్తకంమీదినుంచి కిటికీమీదకు మరలాయి. బయట చిక్కని చీకటి. దానికి తోడు హోరున వర్షం కురుస్తోంది.

ఆమె కనుబొమలు ముడిపడ్డాయి. బయటి ఉరుములతోబాటు ఆమె నోటినుంచి వెలువడిన మాటలు గదిలో మార్మోగాయి.

"నాకింకా నిద్ర రావడంలేదు. నాకు నిద్ర వచ్చినప్పుడు పడుకుంటాను. నా బెంగ మీ కక్కర్లేదు. హాయిగా నిద్రపోండి."

ఒక విధమైన కాఠిన్యం ధ్వనించింది ఆమె మాటల్లో.

మాధవరావు అది గమనించాడో లేదో గాని, ఆమెవైపు ఒక్క చూపు విసిరి, అటు తిరిగి పడుకున్నాడు.

**తల అటు తిప్పి భర్తకేసి చూసింది సుశీల. ఆ చూపులో తిరస్కారభావం నిండివుంది. ఒక్కసారి తల గట్టిగా విదిలించి మళ్లీ బయటికి** చూసింది. బయట ఇంకా వర్షం కురుస్తూనే ఉంది. ఆరోజు సాయంకాలం మొదలైన వర్షం రాత్రయినా తగ్గలేదు.

ఆమె ఆలోచించసాగింది : "ఈ ఇంట్లోనుంచి పారిపోవాలి. దూరం .... చాలా దూరం పారిపోవాలి. ఈ వర్షంలో తడుస్తూ మెరుపుల కాంతిలో త్రోవ వెతుక్కుంటూ అలా అలా వెళ్లిపోవాలి. మధ్యలో పిడుగుపడి తను చనిపోయినా ఫరవాలేదు."

"ఛ! ఇవాళ ఇంత పిచ్చిగా ఆలోచిస్తున్నా నెందుకు చెప్మా!" అనుకుని టేబులుమీదున్న వారపత్రికను తిరగేయసాగింది. అలా పేజీలు తిరగేస్తుంటే, అనుకోకుండా తను వెనుక కన్న కలలాకు చిత్రం కళ్లెదుట మెదిలినట్లయింది.

—తను హైస్కూలు చదువు పూర్తిచేసి, కాకినాడ వెళ్లి కాలేజీలో చేరింది. తన ఆరాధ్య దైవమైన శ్రీహరి క్లాసులో టేబిలు నానుకుని ఏదో ఇంగ్లీషు పద్యానికి అర్థం చెబుతున్నాడు. అతని అందమైన విగ్రహంకేసి తదేకంగా చూస్తోంది తను. అతని గంభీర కంఠస్వరంనుండి వెలువడుతున్న మాటలు వింటుంటే ఎంత విన్నా తనివితీరడంలేదు.

**అతను కూడా యధాలాపంగా చూపులు సారిస్తున్నాడు తనవైపుకి అప్పుడప్పుడు. అతని చూపులు తనమీద పడినప్పుడల్లా సమాధానంగా చిరునవ్వులు చిలుకరిస్తోంది తను.**

**ఆ సన్నివేశంతోబాటు మరెన్నో చిత్రాలు కళ్ళ ముందు మెదిలి మాయామయ్యాయి.** ఇంతలో మాధవరావు పెద్ద గుర్రుపెడుతున్న చప్పుడు వినబడి, ప్రస్తుత స్థితిలోకి వచ్చింది సుశీల. భర్తవేపు ఒక చూపు విసిరి, గాఢంగా నిట్టూర్చి, **"హా! తన జీవితం ఈయనకి అంకితమయిపోయిన [illegible] మాత్రం** ఏం లాభం ? తన కీక్కడినుంచి విముక్తి లేనప్పుడు వాటిని తల్చుకుని చేసేదేముంది ?

మళ్లీ వారపత్రిక చేతిలోకి తీసుకుంది సుశీల. పేజీలు తిరగేస్తుంటే ఒకచోట ఒక కార్టూను ఆమె కంటబడింది. పార్కులో ఒక బెంచీ, దాని మీద ఈ చివర ఒకమ్మాయి, ఆ చివర ఒక అబ్బాయి కూర్చున్నారు. ఆ అమ్మాయి తన వొళ్లో చక్కని కుక్కపిల్లని పెట్టుకుని, దాన్ని ముద్దు పెట్టుకుంటోంది. నోరు తెరచుకుని ఆ దృశ్యం చూస్తున్నాడు అబ్బాయి.

సుశీలకు దాన్ని చూసి నవ్వాగలేదు. అనాలోచితంగా తన భర్తకేసి చూసింది. అదే తిరస్కార భావంతో నిండిన చూపు. ఉన్నట్టుండి ఆమె కో సంఘటన గుర్తుకొచ్చింది.

ఆరోజు శ్రీహరి తన అధరాలను గట్టిగా ముద్దుపెట్టుకుని "ఈరోజే, ఈ క్షణంలోనే నా ప్రాణం పోతే ఎంత బాగుంటుంది ?" అన్నాడు.

కాని అత నిప్పుడు తనని అంత గాఢంగా ప్రేమించలేదనిపిస్తోంది. అతను నిజంగా తనను ప్రేమించలేదు. ఏదో సెలవులకు సొంతఊరు వచ్చినప్పుడు మాత్రం తనతో తియ్యగా కబుర్లు **చెప్పేవాడు. ఎప్పుడూ హృదయంవిప్పి తనతో మాట్లాడలేదు. అత నలా వున్నా, అతనిలో అదేం ఆకర్షణ ఉందో గాని, అతనికి పూర్తిగా వశురాలు** అయిపోయింది తను. అతన్ని పూర్తిగా నమ్మింది. ఎన్నడూ తనను మోసగించడని విశ్వసించింది, కాని..

బాగా ఆలోచించి చూస్తే అతని తప్పేమీ లేదు, **అసలు తనే అతన్ని వలలో వేసుకోడానికి ప్రయ**

**40—వ పేజీ చూడండి**

క్షుంచింది. ఆలాగోనం ఏం చేయటానికైనా సిద్ధంగా ఉండేది తను. అతను ఎక్కడికి రమ్మంటే అక్కడికి, ఎండనక వాననకుండా వెళ్ళడానికి సిద్ధంగా ఉండేది తను .....

బయట వర్షపు హోరు ఎక్కువయింది. దానికి తోడు గాలి కూడా తీవ్రంగా వీస్తోంది. ఆ గాలి తాకిడికి కిటికీ రెక్కలు టపటపా కొట్టుకుంటు

## పర్ణంక రసిన రాత్రి

20-వ పేజీ తరువాయి

న్నాయి. సుశీల వెంటనే వాటిని మూసేసింది.

శ్రీహరి దగ్గరినుంచి ఆరోజే వచ్చిన ఉత్తరాన్ని మళ్ళీ చదవాలనిపించింది సుశీలకు. తను శ్రీహరిని ప్రేమించిన సంగతి తెలియజేసి ఉంటే, అతను ఒప్పుకునేవాడేమో! కాని అలా చేయడానికి తన స్వాభిమానం అడ్డువచ్చింది. ఒకవేళ తన నిరాకరింపు విని అతను పెళ్ళి చేసుకుని ఉంటే జీవితాంతం వరకు తనను "వంచకురాలు" అని ఎత్తిపొడిచేవాడేమో! అలా జరగకపోవడం కూడా మంచిదే అయింది.

బీరువాలో ఒక మూలగా పుస్తకాల మాటున దాచిన ఉత్తరం తీసుకుందామని వెళ్ళింది సుశీల. మాధవరావు ఇంకా గుర్రుపెడుతూనే ఉన్నాడు. అతను కప్పుకున్న దుప్పటి అస్తవ్యస్తమై అతని కాళ్ళక్రింద పడిఉంది.

ఇదే స్థానంలో శ్రీహరి గనుక పడుకుని ఉంటే, ఎంతో ప్రేమతో మెల్లిగా దుప్పటి కప్పేది తను. అలా కప్పేటప్పుడు అతనికి హఠాత్తుగా మెలకువ కలిగి నవ్వు అమాంతం .... ఛీ! మళ్ళీ అదే ఆలోచన.

సుశీల బీరువా తెరిచింది. ఆ చప్పుడుకు మాధవరావు నిద్రనుంచి మేలుకొన్నాడు.

"సుశీ! చెబుతుంటే వినవ్వదూ? ఇప్పటిదాకా, చదివిన పుస్తకాలు సరిపోలేదనా, ఇంకా అందులో నుంచి తీస్తున్నావ్? ముందు లైటార్పి పడుకుంటావా లేదా? లైటు వెలుగుతూంటే నాకు నిద్రపట్టదని నీ కెన్నిసార్లు చెప్పాను?"

సుశీల మారు మాట్లాడలేదు. స్తంభించిపోయి అలా నిలబడిపోయింది.

మాధవరావు లేచి కూర్చున్నాడు.

"ఇంకా డిగ్రీదాకా చదువుకుని ఉంటే, మరెంత ఎక్కువ చూపించేదానివో? ఊఁ .... ఇహ చాల్లే! రేపు చదువుకుందువుగాని ఇప్పుడు వచ్చి పడుకో!" కోపంగా అన్నాడు మాధవరావు.

సుశీల కోపం పట్టలేకపోయింది. బీరువా తలుపులు "ధభేలు" మని మూసి బిగ్గరగా అంది:

"అవును, నేను ఎలాగైనా డిగ్రీ తెచ్చుకునేదాన్ని. కాని నా దురదృష్టంవల్ల ఈ కొంపలో వచ్చి పడవాల్సొచ్చింది."


"ఓహో! అలాగా!! అయితే మరి నన్నెందుకు పెళ్ళి చేసుకున్నావు?" ఆమెను ఉడికించాలని అడిగాడు మాధవరావు.

"ఆ ప్రశ్న అడగడానికి మీకు నోరెలా వచ్చిందండీ? చేయవలసిందంతా మీరే చేసి, ఇప్పుడు ఏమీ ఎరగనట్టు అడుగుతున్నారా?" సుశీల మరింత రెచ్చిపోయి అంది.


"నే నేం చేశాను? పోనీ అప్పుడు నీ వెంట వచ్చావే అనుకో! దానికి నువ్వెందుకు ఒప్పుకున్నావు? నీ యిష్టం లేకుండా బలవంతంగా నేనేమీ చెయ్యలేదే? ఆ తరువాత కూడా నేను చేసిన తప్పు పనికి నిన్ను పెళ్ళాడలేదా? నిన్ను మోసం చేశానా? నువ్వే ఆలోచించి చూడు." ఏకధాటిగా మాట్లాడాడు మాధవరావు.

సుశీల ఇహ భరించలేకపోయింది. ఎన్నాళ్ళనుంచో తన మనసులో అణచుకున్న కోపం ఒక్కసారిగా వెళ్ళగక్కింది.

"ఏమిటి? నేను ఒప్పుకున్నానా? ఎందుకండీ ఇలా అబద్ధాలాడుతారు? ఏమీ తెలియని నన్ను మీ వెంట తిప్పుకుని, తీయని కబుర్లతో నన్ను మభ్యపెట్టి నా మనసు లొంగేలా చేసి నన్ను మోసం


మైథాన్ ఎసి ఖాద్రా దీసి 900 యమ్‌యమ్, 1200 యమ్‌యమ్, 1400 యమ్‌యమ్, 1500 యమ్‌యమ్



సెల్సా 400 యమ్ యమ్ టేబుల్ మోడల్

- తీసి తగిలించడానికి వీలైన గార్డ్
- కావలసినట్టు పెట్టుకోవడానికి వీలైన ఆసిలేటింగ్ హెడ్
- వుండవలసిన ఆకారంలో సమపాళ్ళుగా వుండే అల్యూమినియం బ్లేడ్లు
- మూడు తరగతుల స్పీడ్
- అనేక ఎనామిల్ రంగులలో

AEI

సీలింగ్ మరియు టేబుల్ పంకాలు

ప్రత్యేకమైన ఉపకరణాలతో ఎక్కువ శక్తితో, తక్కువ విద్యుచ్ఛక్తితో నడచగలట్లు ప్రత్యేకంగా తయారు చేయబడినవి ఎ.ఈ.ఐ సీలింగ్ మరియు టేబుల్ పంకాలు. నిపుణులు నిజ్ఞతతో తయారు చేసిన ఎ.ఈ.ఐ పంకాలు ఇండియాలో కెల్ల విశేషంగా విద్యుత్ పరికరాలను సరఫరా చేసే పెద్ద కంపెనీకి చెందిన అనుభవశాలుర పర్యవేక్షణలో వుంచ గలవు.

అసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

క్రాస్ హౌస్, 13, రాజేంద్రనాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా-1

బ్రాంచీలు: బొంబాయి న్యూఢిల్లీ మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, నాగపూర్

AEI-47A TEL

లేకాదు. కాదు; నన్ను విలువలేని కాకం లేకాదు. నా హృదయంలో విమ్మ పెట్టారు."

సుశీల మాటలు పిచ్చిమాటలుగా తోచాయి మాధవరావుకు. జవాబేమీ చెప్పకుండా పక్కన కన్నేశాడు. సుశీలకు అతనిమీద చెప్పలేనంత అసహ్యము కలిగింది.

ఆమె మౌనంగా పెదవులు బిగబట్టి నిలబడి ఉండడం చూసి జాలిగా ఓదారుస్తున్నట్టు ఇలా అన్నాడు మాధవరావు:

"అయిందేదో అయిందిలే! ఇప్పుడు దానికి ఎందుకు? నేను నిన్ను ప్రేమించడంలేదని ఎప్పుడూ అనలేదే?"

"మీ ప్రేమకోసం ఎవరు మొహంవాచారు? ఎవరిక్కావాలి మీ ప్రేమ?" సుశీల కోపం ఇంకా తగ్గలేదని ఆమె గొంతే స్పష్టం చేస్తోంది.

"అట్లయితే నానుంచి ఇంకేం కావాలి నీకు? చెప్పు సుశీ! ఏం కావాలి?" కొంటెగా ప్రశ్నించాడు మాధవరావు.

"మాటలతో ఎందు కిలా బాధపెడుతున్నారు నన్ను? ఒక్కసారిగా చంపెయ్యగూడదూ? పీడా విరగడయిపోతుంది. పోనీలెండి. నాదే తప్పు. నేనే చెడ్డదాన్ని. నేనే మీవెంట బడ్డాను. మిమ్మల్ని ప్రాధేయపడ్డాను. సరా?" సుశీలకు దుఃఖం పొంగి వచ్చింది. గబగబా వెళ్ళి కుర్చీలో కూలబడి టేబిలు మీద తల పెట్టుకుని వెక్కివెక్కి ఏడవసాగింది.

మాధవరావు మొహం చిట్లించుకుని చూశాడు ఆమెవైపు. తరువాత "ఏడు, బాగా ఏడు. నాకేం?" అన్నాడు.

గదిలో సుశీల సన్నగా ఏడుస్తున్న చప్పుడు వినా మరే శబ్దమూ లేదు. మాధవరావు కేం చేయాలో తోచలేదు. లేచి భార్యదగ్గరికెళ్ళి ఆమె తల నిమర సాగాడు మెల్లిగా. వెంటనే తోక త్రొక్కిన త్రాచులా కస్సుమని లేచి అతన్ని దూరంగా నెట్టేసింది సుశీల. మాధవరావు పొంగివస్తున్న కోపాన్ని అణుచుకుని "కోపం తగ్గాక నువ్వే వస్తావులే!" అనేసి మళ్ళీ వెళ్ళి పడుకున్నాడు.

దూరంగా ఒక్క ఉరుము ఉరిమింది. సుశీలకు వెంటనే ఒక ఆలోచన తట్టింది. ఏడుపు ఆపి, ఒక కాగితం తీసుకుని శ్రీహరికి ఉత్తరం వ్రాయ సాగింది.

"శ్రీహరిగారికి,

మిమ్మల్ని "ప్రియమైన" అని సంబోధించే హక్కు లేదు నాకు. దాన్ని పోగొట్టుకున్నా నెప్పుడో. మీరు పంపిన అభినందనలు నాలో తీరని ఆవేదనను కలిగించాయి. "మీ దాంపత్య జీవితం ఆనందమయం కావాలి" అని వ్రాసి, నా హృదయాన్ని ఎందు కింత బాధపెడుతున్నారో నా కర్థం కావడంలేదు. మాధవరావును నే నసలు ప్రేమించలేను. ఆ సంగతి మీకు తెలిసుండీ కూడా మీ రిలా వ్రాయడం న్యాయమేనా? "అతన్ని ప్రేమించలేనప్పుడు వివాహ మెందుకు చేసు కున్నావు?" అని మీ రడగవచ్చు. దానికి జవాబు మీతో కాక మరెవరితో చెప్పుకోను?

మీరు క్రిందటి వేసవి—సెలవల్లో ఇక్కడికి వచ్చినప్పుడు నేను మిమ్మల్నొక ప్రశ్న అడిగాను గుర్తుందా?

"ఎప్పుడేనా నన్ను 'జాలి' ప్రేమిస్తున్నాన తెలుసుకున్నారా? గాని, నన్ను తప్పకుండా పెళ్ళాడు తారా?" అని.

దానికి మీరేమన్నారో తెలుసా? నన్ను ప్రేమగా దగ్గరకు తీసుకుని "ఆ సంగతి ఇప్పుడే ఎలా చెప్ప మంటావు? నువ్వింకా కాలేజీలో చదువాలి; అప్పుడు కదా ఆ ఆలోచన?" అన్నారు. హైస్కూలు చదువు పూర్తికాగానే కాకినాడలో ఉన్న మా పిన్నిగారింటికి మకాం మార్చి, మీరున్న కాలేజీలోనే చేరమన్నారు; గుర్తుందా?....

......ఆ తరువాత మళ్ళీ మీరు కాకినాడ వెళ్ళి పోయారు. మీ దగ్గరనుండి ఉత్తరాల కోసం ఎదురు చూసీ, చూసీ నా కళ్ళు కాయలు కాచాయి. మన సులో చెప్పలేని బాధ. మీరు నన్ను మోసం చేస్తారేమోనని భయం .... అన్నీ ఇప్పు డెలా వ్రాయను?

ఆ తరువాత మా రిజల్టు వచ్చింది. నేను పరీక్ష తప్పాను. పరీక్ష ప్యాసవుతే కాకినాడ వచ్చి మిమ్మల్ని కలుసుకోవచ్చునన్న ఆశ కూడా నిరాశే అయింది. అప్పటికే నేను గర్భందాల్చాను. మీకు రెండు ఉత్తరాలు వ్రాసినా మీరు ఏ కారణం వల్లనో జవాబు వ్రాయలేదు. అప్పటి నా పరిస్థితే విచిత్రంగా మారిపోయింది. ఏం చేయడానికీ పాలు పోలేదు. ఆ సమయంలోనే మీకు అన్ని సంగతులు ఉన్నదున్నట్టు వ్రాసిఉంటే ఈనాడు ఇలా ఉండ వలసిన గతి పట్టకపోను. కాని .... అలా చేయ డానికి సిగ్గు, అభిమానం అడ్డు తగిలాయి. నాకు నేనుగా మిమ్మల్ని ప్రాధేయపడడానికి నా మన సొప్పలేదు. నేను నిర్మించుకున్న గాలిమేడలు ఆ క్షణంలోనే కూలిపోయాయి. ప్రపంచమే శూన్య ముగా తోచింది. ఒకరోజు హఠాత్తుగా ఒక ఆలో చన తట్టింది. ఫలితం ..... మాధవరావుతో పెళ్ళి.


మాధవరావు మా కుటుంబంలోని వాళ్ళందరికీ కావలసినవాడు. చిన్నప్పటినుంచీ నా వెంట తిరు గుతూ, నన్ను పెళ్ళి చేసుకోవాలని ఉవ్విళ్ళూరు తుండేవాడు. నేను "ఊఁ" అనడమే తడవుగా అతనితో నా పెళ్ళి జరిగిపోయింది. నా గొయ్యి నేనే తవ్వుకున్నట్లయింది. నా జీవితంలో ఏమాత్రం సుఖశాంతులు లేవు. అంతా శూన్యం! అంతే కాకుండా, నా భర్తకు మోసంచేసి, మోసవు బ్రతుకు బ్రతుకాల్సొస్తోంది. పాపం! అతను అమాయకుడు. నేను చెప్పిన విషయం నిజమే నను కున్నాడు. తనవల్లనే పొరపాటు జరిగిం దనుక న్నాడు. కాని అతనెంత మంచివాడైనా, అతని మొహం చూస్తేనే నాకు అసహ్యం, కోపం కలుగ్తు తని. నాకు త్వరలో చావొస్తేనన్నా బాగుం టుంది. ఇంతకుమించి మరేమీ వ్రాయలేను.


మీ ...."

తరువాత ఇహ వ్రాయలేక పోయింది సుశీల. దుఃఖం పొంగివచ్చింది. రెండు చేతులతో మొహం కప్పుకుని టేబిలుమీద ఒరిగిపోయింది. అంత వరకూ బిగపట్టిన కన్నీళ్ళు టొటబొట రాల సాగాయి.

ఆమెకు పక్కనే సంతోషంగా ఉంది. ★

నెలకు రు. 300/- సంపాదించండి
ఎలెక్ట్రిక్ రేడియో గైడ్
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సు, రేడియో రిపే రింగ్, రేడియో మెకానిజం, వైరింగ్, వర్క్ షాపు ద్వారా సంపాదించండి. ఇక్కడ మొత్తంలో రేడియో, ట్రాన్సిస్టర్ తయారు చేయటం నేర్చుకోండి. ఎలెక్ట్రిసిటీ, రేడియో పనులు నేర్చుటకు ఉత్తమ గైడ్. 1000 చిత్రములుగల పుస్తకం రు. 7-50. పోస్టేజి రు. 2/-. సెకండు ఎడిషన్ (అమెరికన్ ప్రచురణ) 325 చిత్రములు రు. 5/-. పోస్టేజి రు. 1/-.
RADIO HOUSE (A. T. 77)
Mamubbanja, Aligarh.

పొడుగు పెరగండి

సర్టిఫైడ్ దేహపరిక్షలు ఆహార నియమములు పాటించి, పొడుగు పెరిగి, ఆరోగ్యవంతులు కాగా ఉండండి. వివరములు ఉచితముగా పంపబడును
Total Health for All
283. Azad Market (A. P. M.)
Delhi.




20 రోజుల కు మాత్రము

తగ్గింపు ధరలు. కాశ్మీర్ బ్యూటీ చేనేత చీరలు. ఒక్కొక్కటి ధర రు 7/50. 2 చీరలు రు 14. 3 చీరలు రు. 20. ఒకే తడవ 3 చీరలు కొనువారికి పోస్టేజి, ప్యాకింగు ఉచితం.
బహుమతులు :— 2 చీరలు కొనువారికి ఒక జత ఇయర్ టాప్స్. 3 చీరలు కొనువారికి ఒక బ్రూచ్, ఒక జత ఇయర్ టాప్స్. మీ ఆర్డరును వెంటనే పంపండి. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.
THE ROYAL STORES (APM)
Post Box No. 1774, Delhi-6.